క్లుప్తంగా

సన్మానం



సన్మానిస్తున్న ఉద్యోగులు

వైరా: నూతనంగా ఎన్నికైన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల గుంటుపల్లి శ్రీనివాస్, కొణిదేన శ్రీనివాస్‌లను మంగళవారం వైద్యా విధాన పరిషత్ డీసీహెచ్ రాజశేఖర్ గౌడ్, వైరా పీహెచ్‌సీ వైద్యాధికారి టి.ఉదయలక్ష్మీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓస్ బాధ్యులు యర్రా రమేష్, తాళ్లూరు శ్రీకాంత్, కిరణ్ సింగ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి మంగళవారం పట్టణానికి చెందిన గరిడేపల్లి నాగార్జున, వెంకటేశ్వరమ్మ దంపతులు రూ.58,116లు వితరణ ప్రకటించి రూ.26,116లు అందించారు. కమిటీ నిర్వాహకులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, వందనపు సత్యనారాయణ, శ్రీధర్ పాల్గొన్నారు.

టీజేఎస్ జిల్లా కన్వీనర్‌గా బాబు



ఏన్కూరు: తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా కన్వీనర్‌గా రెండోసారి ఏన్కూరుకు చెందిన వర్ధబోయిన బాబు ఎంపికయ్యారు. ఖమ్మంలో జరిగిన ప్లీనరీలో బాబు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను పోటీలో నిలపనున్నట్లు తెలిపారు.

7 నుంచి బ్రహ్మోత్సవాలు

మధిర: మధిర పట్టణంలోని వర్తక సంఘంలో వేంచేసి ఉన్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 7 నుంచి 13 వరకు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షులు వేముల తిరుపతిరావు తెలిపారు. ఈ మేరకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నలుగురిపై కేసు నమోదు

చింతకాని: మండలంలోని సీతంపేటలో భూత గాదా విషయమై నలుగురిపై కేసు నమోదైంది. స్థానికుడైన నన్నక అప్పారావుకు చెందిన భూమిలోకి అదే గ్రామానికి చెందిన కొమ్ము భీమయ్య కుటుంబసభ్యులు అక్రమంగా ప్రవేశించి హద్దురాళ్లు తొలగించి ఇంటి నిర్మాణం చేపట్టారు. దీంతో అభ్యంతరం చెప్పిన అప్పారావును అసభ్య పదజాలంతో దూషించగా ఆయన ఫిర్యాదు మేరకు భీమయ్యతో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

వైరా: బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు తగిన స్థాయిలో నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల10న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. వైరాలోని బోడేపూడి భవనంలో మంగళవారం నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ, చింతనిప్పు చలపతిరావు, శ్రీనివాసరావు, తూము సుధాకర్, నాగేశ్వరరావు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం గ్రామంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను సీపీఎం ఆధ్వర్యంలో దహనం చేశారు. బడ్జెట్‌ను నిరసిస్తూ నినాదాలు చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, గొల్లపూడి పెద్దకోటేశ్వరరావు, హనుమంతరావు, నారాయణ, రాజారావు, భాస్కరరావు, మోహన్‌రావు, కోటేశ్వరరావు ఉన్నారు.

బీమా నగదు అందజేత

ఎర్రుపాలెం: మండలంలోని పెద్దగోపవరం సొసైటీకి చెందిన రైతులు షేక్ బాబు, నంద్రు శ్యామ్‌సుందర్, శీలం శ్రీనివాసరెడ్డి మృతి చెందగా ఒక్కొక్కరి పేరిట మంజూరైన రూ.50 వేల బీమా నగదును మంగళవారం ఎర్రుపాలెంలోని కో ఆపరేటివ్ బ్యాంకులో కుటుంబసభ్యులకు మేనేజర్ దివ్య, సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వేమిరెడ్డి వెంకటరెడ్డి, సూపర్‌వైజర్ సుధాకర్, సీఈఓ ఎస్.వీరారెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం..

కొణిజర్ల: ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న ఒడిస్సాకు చెందిన ఓ మహిళకు మంగళవారం రక్తం అత్యవసరమవ్వగా జాతీయ మానవ హక్కుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వల్లెపు అనిల్‌కుమార్ రక్తదానం చేశారు. ఆయన వెంట హ్యూమన్‌రైట్స్ సభ్యులు ఉన్నారు.

సమస్యలతో సహవాసం

అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనాలు

- అద్దె భవనాల్లో నిర్వహణ
- సొంత భవనాలుంటే వసతులు కరువు
- ఖాళీగా టీచర్, ఆయా పోస్టులు

బోనకల్: పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడంతో పాటు మతాశిశు సంరక్షణే ధ్యేయంగా అంగన్‌వాడీ వ్యవస్థ ప్రవేశపెట్టి 50 ఏళ్లు గడుస్తున్నా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. సొంత భవనాలు లేకపోవడం, అద్దె భవనాల్లో సరైన వసతులు లేకపోవడం, పాఠశాల భవనాల్లో కేంద్రాల నిర్వహణ, శిథిలావస్థలో భవనాలు, ఉపాధ్యాయులు, ఆయాల కొరత లాంటి సమస్యలతో అంగన్‌వాడీ కేంద్రాలు సతమతమవుతున్నాయి. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపించకపోవడంతో లక్ష్యం నీరుగారిపోతుంది.

సిబ్బంది లేక బోధనకు ఆటంకం..

దీనికి తోడు ఐదు అంగన్‌వాడీ ఉపాధ్యాయ, తొమ్మిది ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో చిన్నారుల విద్యా బోధనకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపించటకు తల్లిదండ్రులు భయపడుతున్నారు. మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందికరంగా మారుతుంది. ఇలా పలు సమస్యలతో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహణ ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



నారాయణపురంలో శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం



చిన్న బీరవల్లిలో అసంపూర్తిగా వదిలేసిన అంగన్‌వాడీ భవనం

కొన్ని లేవు.. ఉన్నచోట శిథిలావస్థ..

మండలంలో మెత్తం 57 కేంద్రాలు ఉండగా 37 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. వీటిలో కూడా కొన్ని శిథిలావస్థకు చేరుకున్నాయి. మిగిలిన 20 కేంద్రాలకు సొంత భవనాలు లేక గ్రామాల్లోని పాఠశాలలో నిర్వహణ, అద్దె భవనాలలో కొనసాగిస్తున్నారు. పెద్దబీరవల్లి, చిన్నబీరవల్లిలో నూతన భవనాలు మంజూరైనప్పటికి వాటి నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. ఏళ్ల గడుస్తున్నా భవనాల నిర్మాణం పూర్తి చేయకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. 2013లో ఆగిపోయిన నిర్మాణాలు నేటికి అసంపూర్తిగానే ఉన్నాయి. ప్రభుత్వం లక్ష్యం కేజీ టూ పీజీ విద్యలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలు ప్రాథమిక పాఠశాలల ఆవరణాల్లో ఉండాలనే ప్రభుత్వం బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ ఆచరణలో సాధ్యం కాక నీరుగారిపోతుంది. మూడు కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి.అద్దె భవనాల్లో నడిచే వాటికి మౌలిక వసతులు సక్రమంగా లేవు. పిల్లలు ఆడుకోడానికి సరైన స్థలాలు లేవు.



పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం

త్వరలోనే పోస్టుల భర్తీ

నూతన భవనాల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించాం. ఇటీవల అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు ప్రమోషన్‌లు ఇచ్చాం. ఆ సెంటర్‌లలో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో పాటు రిటైర్ అయిన వారు ఉండడం వల్ల పోస్టులు ఖాళీగా కనిసిస్తున్నాయి. వీలైనంత త్వరగా ఆ పోస్టులు కూడా పూర్తి చేస్తాం. శిధిలావస్థలో ఉన్న భవనాలను ఖాళీ చేయించి సమీపంలోని పాఠశాలలో నిర్వాహణ చేస్తాం.

– బాల త్రిపురసుందరి, సీడీపీఓ

నిధులు మంజూరుకు ప్రతిపాదనలు



పెద్దబీరవల్లి, చిన్నబీరవల్లి గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేసేందుకు నివేదిక తయారుచేసి ప్రతిపాదనలు పంపించాం.అదేవిదంగా నూతన భవనాల కోసం ఎస్టిమేట్‌లు వేసి పంపించాం.

– నవీన్, పంచాయతీరాజ్ ఏఈ

అన్నివర్గాల ప్రజలకు లాభం చేకూరేలా..



వైరా: పాలాభిషేకం చేస్తున్న నాయకులు

వైరా: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్‌తో అన్నివర్గాల ప్రజలకు లాభం చేకూరిందని బీజేపీ నాయకులు అన్నారు. కేంద్ర బడ్జెట్‌ను స్వాగతిస్తూ వైరాలోని రింగ్‌రోడ్డు సెంటర్‌లో మంగళవారం ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాయకులు గోపాలకృష్ణ, శ్రీనివాస్, రామారావు, సత్యనారాయణ, వెంకటేష్, శ్రీను, ముత్తయ్య తదితరులున్నారు.

తల్లాడ: మండలకేంద్రంలో మోదీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బీజేపీ మండల అధ్యక్షులు చల్లా నాగులు, రాయల రమేష్, ఆపతి వెంకటరామారావు, నాగేశ్వర్‌రావు, నరేష్, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఏన్కూరు: ఆదాయపు పన్ను రూ.12 లక్షల వరకు మినహాయింపు ఇచ్చినందుకు మండల కేంద్రంలో బీజేపీ అధ్వర్యం ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.నాగేశ్వరరావు, నాయకులు దేవిశెట్టి వెంకటకృష్ణారావు, దర్గయ్య, కృష్ణ, రమేష్, భిక్షం ఉన్నారు.

వేంసూరు: బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి భాస్కర్ల వీరంరాజు అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు పర్సా రాంబాబు, భీమిరెడ్డి బాలకృష్ణరెడ్డి, మాదిరాజు శ్రీనివాస్, కృష్ణ, మహేష్, సీతారాములు అప్పారావు పాల్గొన్నారు.

కల్లూరు: మండలకేంద్రంలో బీజేపీ నాయకులు ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీజేపీ మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గుండపనేని అనీల్, తుమ్మలపూడి పుల్లారావు, పసుపులేటి సుబ్బారావు, చెన్ను వెంకటేశ్వరరావు, గుమ్మా గంగరాజు, కేశొత్ కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాల్సిందే



మాట్లాడుతున్న గోపాలరావు

మధిర: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారంటీల హామీలను అమలు చేయాల్సిందేనని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేపడుతామని హెచ్చరించారు. వూట్ల శంకర్‌రావు, శీలం నరసింహారావు, మందా సైదులు, నాయుడు శ్రీరాములు, సాహెబ్, మోహన్‌రావు, వెంకటనరసయ్య, మధు పాల్గొన్నారు.

నివాళి..

కల్లూరురూరల్: మండలంలోని లింగాల మాజీ సర్పంచ్ మట్టూరి సీతారత్నం మృతిచెందగా సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు తాతా భాస్కర్‌రావు, కృష్ణార్జున్, మాదాల వెంకటేశ్వరరావు ఉన్నారు.

విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

తల్లాడ: మండలంలోని బిల్లుపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జక్కంపూడి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటుకు జక్కంపూడి కిషోర్ విగ్రహం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. హెచ్ఎం జోసఫ్, సామినేని రామప్పారావు, జక్కంపూడి రమేష్, రాందాస్, పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి



కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: జిల్లాలోని ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని జిల్లా ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు మారగాని వెంకట్ అన్నారు. సత్తుపల్లి శ్రీలక్ష్మిప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన డివిజన్ ఫొటోగ్రాఫర్ల ఆత్మీయ సమావేశంలో నూతన జిల్లా అధ్యక్షుడు వెంకట్, ప్రధాన కార్యదర్శి పిన్నం కనకారావు, కోశాధికారి నీరుడు తిరుపతిరావులను సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబుతో పాటు అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. జిల్లా బాధ్యులు కె.హరేంద్రనాథ్, నాగరాజు, రఘు, తిరుమలరావు, రాంబాబు, సతీష్, సోనిపాషా, సుమాంజలి రాము, కృష్ణ గాంధీ, మూర్తి, బాబి, సుబ్బారావు, మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, మట్టా చెన్నారావు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ధ్యానంతో జ్ఞానం

ఎర్రుపాలెం: ధ్యానం వలన జ్ఞానంతో పాటు ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎస్‌జేకేఎం కళాశాల కరస్పాండెంట్ దండెం అలివేలు అన్నారు. మంగళవారం స్థానిక సర్దార్ జమలాపురం మెమోరియల్ జూనియర్ కళాశాలలో ధ్యానం తరగతులను నిర్వహించారు. పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ నాగిరెడ్డి సౌజన్య, అధ్యాపకులు రమేష్, శ్రీనివాసరావు, గోపినాయక్, రవికుమార్, వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటించాలి

కారేపల్లి: ఫిబ్రవరి 15న సంత్ సేవాలాల్ జయంతిని తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ మండల లంబాడీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో సింగరేణి ఎంపీడీఓ సురేందర్, డీటీ లక్ష్మిలకు మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. నాయకులు బాణోతు రాములు, రాంకోటి, వీరూ నాయక్, ఠాగూర్, శంకర్, రాంబాబు, దేవ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వారబందీ లేకుండా నీరు విడుదల చేయాలి

బోనకల్: బోనకల్ బ్రాంచ్ కెనాల్‌కు వారబందీ లేకుండా నీటిని విడుదల చేయాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని 5 మైనర్ కాలువలను అఖిలపక్ష బృందం మంగళవారం పరిశీలించింది. వారబందీతో చివరి భూములకు నీరందక మొక్కజొన్న ఎండిపోతుందన్నారు. నాయకులు ఆకెన పవన్, గుంపుల జయరాజు, పారా వెంకటమోహన్, దస్తగిరి, గొల్లపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం వితరణ



వైరా: అల్పాహారం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

వైరా: వైరాలోని బాలికల హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మిట్టపల్లి నాగేశ్వరరావు, అరుణ దంపతుల వివాహదినోత్సవాన్ని పురస్కరించుకుని అల్పాహారం అందజేశారు. లయన్స్‌క్లబ్ బాధ్యులు చింతలపూడి వెంకటేశ్వరరావు, మరికంటి రాంగోల్ తదితరులున్నారు.

తల్లాడ: మండలంలోని పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అల్పాహారం కార్యక్రమాన్ని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయులు, కర్నాటి లక్ష్మారెడ్డి, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, కటికి వెంకటేశ్వర్‌రావు, శీలం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



వేంసూరు: వితరణ అందజేస్తున్న దాతలు

అల్పాహారానికి వితరణలు..

వేంసూరు: వేంసూరు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందించడానికి దాతలు వితరణలు అందించారు. 1994–95 పూర్వ విద్యార్థులు రూ.12 వేలు, పిల్లి సర్వేశ్వరరావు రూ.10 వేలు, ఆరోగ్యమాత వైద్యులు సాయికుమార్ రూ.10 వేలు కంకటి రాములు రూ.5 వేలు, పాలిశెట్టి శ్రీనివాస్ రూ.3 వేలు, వంట్ల రమేష్ రూ.2 వేలు, పూర్వ విద్యార్థి పక్రుద్దీన్ రూ.10 వేలతో మినరల్ వాటర్ సౌకర్యం కల్పించారు. హెచ్ఎం సుధకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

కల్లూరురూరల్: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించేందుకు గ్రామాల్లో మంచి వాతావరణం కల్పించి సహకరించాలని పార్టీ నాయకులను అధికారులు కోరారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అఖిలపక్షాల నాయకులతో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ లిస్టుల గురించి సమావేశంలో రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎస్సై హరిత, నాయకులు పాల్గొన్నారు.

ఏన్కూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల పక్రియపై పలు రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల వివరాలను ఎంపీడీఓ రమేష్ తెలిపారు. నాయకులు స్వర్ణ నరేందర్, కె.నాగేశ్వరరావు, రమేష్, తాళ్లూరి అప్పారావు, పూర్ణకంటి నాగరాజు, రాములు పాల్గొన్నారు.

బోనకల్: ఓటర్ జాబితాపై పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ రమాదేవి, గాలి దుర్గారావు, రావుట్ల సత్యనారాయణ, ఆనంద్‌రావు, షేక్ మౌలాలి, కృష్ణారావు, పవన్ ఉన్నారు.

ఎర్రుపాలెం: మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీఓ జి.శ్రీలక్ష్మి సమీక్ష నిర్వహించారు. పంచాయతీ సప్లమెంటరీ–2 ఓటర్ల జాబితాపై అభ్యంతరాలపై చర్చించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు గుడేటి బాబురావు, దేవరకొండ శ్రీనివాసరావు, దేవరకొండ రవి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, శీలం కవిత, యరమల కృష్ణారెడ్డి, దేవరకొండ మోహన్‌రావు, కోటేశ్వరరావు ఉన్నారు.



కల్లూరురూరల్: మండలపరిషత్ కార్యాలయంలో నాయకులతో సమావేశమైన అధికారులు



ఏన్కూరులో..



బోనకల్‌లో..



ఎర్రుపాలెంలో..

మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

వైరారూరల్: మండలంలోని విప్పలమడక, సిరిపురం గ్రామాల్లో మిగిలిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విప్పలమడక గ్రామంలో నిల్వ ఉన్న ధాన్యం రాశుల వద్ద రైతు సంఘం, సీపీఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడారు....గత నెల 31 వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించి నాలుగు రోజులు ముందుగానే కొనుగోలు నిలిపి వేయడంతో వేల బస్తాల ధాన్యం నిల్వ ఉందని, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్‌పాపయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు మేడా శరబంధి, షేక్. జానిమియా, కొల్లా వెంకటేశ్వరరావు, రుద్రాక్షల వెంకటయ్య, దేవభక్తిని అర్జున్‌రావు, భద్రయ్య, మురళి, సాంబశివరావు, రామారావు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



ధాన్యపు రాశులను పరిశీలిస్తున్న నాయకులు

రక్తహీనతను గుర్తించాలి

ఎర్రుపాలెం: మండలంలోని గ్రామాల్లోని గర్భిణుల్లోని రక్తహీనతతో బాధపడుతున్న వారిని గుర్తించాలని, వారికి పౌష్టికాహారం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ సూచించారు. మంగళవారం మండలంలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన ఆశా డే సమావేశంలో మాతాశిశు సంరక్షణలో ఆశాలు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. వైద్యులు రంజిత్, కార్తీక్, లోహిత, అశ్విని, సూపర్‌వైజర్లు వెంకటేశ్వరావు, వేణుగోపాల్, లతాశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుపై విరిగిపడిన చెట్టు



చింతకాని: మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో మంగళవారం ఖమ్మం–బోనకల్ ప్రధాన రహదారిపై చెట్టు విరిగిపడింది. రోడ్డు పక్కనున్న చెత్తకు నిప్పుపెట్టడంతో ఎండిపోయిన చెట్టుకు మంటలంటుకుని రోడ్డుకు విరిగిపడింది. ఆ సమయంలో వాహనాలు రాకపోవటంతో ప్రమాదం తప్పింది. ఈ మేరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పంచాయతీ కార్యదర్శి చిరంజీవి చెట్టు తొలగించారు.

క్యాన్సర్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ భాస్కర్‌రావు

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా బాలికలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పిచారు. పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ భాస్కరరావు బాలికలకు అవగాహన కల్పించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రజ్ఞ ఐశ్వర్య, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



మానవహారం నిర్వహిస్తున్న సిబ్బంది

తల్లాడ: తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై ఆశ కార్యకర్తలు, ప్రజలకు అవగాహన కల్పించారు. మండల వైద్యాధికారి రత్న మనోహర్ మాట్లాడారు. క్యాన్సర్ వ్యాధిని అరికడతామని ఆశ కార్యకర్తలు మానవహారం నిర్వహించారు. సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, సీహెచ్ఓ భాస్కర్, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు



ఎర్రుపాలెం: జమలాపురం ఆలయంలో హోమం నిర్వహిస్తున్న అర్చకులు

రథసప్తమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో అభిషేకాలు, సప్త వాహనాల సేవలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ మేరకు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. – సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిటౌన్: పార్థసారథి ఆలయంలో..



మధిరలో..



సత్తుపల్లిరూరల్: రేజర్లలో..



ముదిగొండ: ముత్తారంలో..